# క్రైమ్ మిర్రర్®

THE

Voice of Anti Corruption

హైదరాబాద్
28-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 96

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## గోదావరి వరదలపై అప్రమత్తం కండి

**గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు**

**పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం (క్రైమ్ మిర్రర్):** గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా

- మిగతా 3వ పేజీలో

## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

**వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

**హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన**

**నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం**

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ

- మిగతా 2వ పేజీలో







## తెలంగాణ భవన్ మాటేంటి?

**రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేంద్రం**

**ఆ రూ.300 కోట్ల లెక్క చెప్పాలని ఆదేశం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**గులాబీ పార్టీ హయాంలో అట్టహాసంగా ప్రారంభం అయిన తెలంగాణ భవన్ నిర్మాణం ఆశించిన స్థాయిలో ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు కేంద్రం ఖర్చు వివరాలు అడుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలా సమాధానం చెబుతుందో చూడాలి.

**కెసిఆర్ హయాంలో..:** రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, కీలక అధికారులు ఢిల్లీ వెళ్తే..

మిగతా 2లో


**రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం దాటుతోంది. కానీ ఇంకా విభజన సమస్యలు కొలిక్కి రావడం లేదు. ఢిల్లీలో ఏపీ భవన్ కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ భవన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్ల రూపాయల కేటాయించింది. దానికి సంబంధించిన లెక్కలను ఇప్పుడు అడుగుతోంది. అయితే ఈ తెలంగాణ భవన్ విషయంలో గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు.**

## తెలంగాణ బిజెపికి చికిత్స!

**రంగంలోకి జాతీయ నాయకత్వం**

**నేడు జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన**

**పార్టీ శ్రేణులతో సమావేశం.. దిశా నిర్దేశం**




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టింది భారతీయ జనతా పార్టీ. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చి.. సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా పట్టు సాధించాలని భావిస్తోంది. అయితే ముందుగా పార్టీని చక్కదిద్దాలని డిసైడ్ అయింది. పశ్చిమ బెంగాల్ లో విజయం తర్వాత.. తన తదుపరి టార్గెట్ తెలంగాణ అని ప్రత్యేక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు తెలంగాణలో బిజెపి ఆపరేషన్ ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

మిగతా 3లో



## సాయి కృష్ణ లాకప్ డెత్ పై సీరియస్!

**తీవ్రంగా స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్**

**రాష్ట్ర బిజెపితోపాటు విజయవాడ పోలీస్ కమిషనర్ కు నోటీసులు**

మిగతా 2లో

## అమరావతి ఉద్రిక్తం!

**సిఆర్డిఏ పరిరక్షణ కమిటీ పేరుతో వైసీపీ నేతల పర్యటన**

**అడ్డుకున్న రైతులు**

**కోడిగుడ్ల తో దాడులు**

**రణరంగంగా ఉండవల్లి సెంటర్**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి షాక్ తగిలింది. అమరావతి ప్రాంతంలో పర్యటనకు వెళ్లిన ఆ పార్టీ నేతలకు రైతుల తీవ్ర నిరసన సెగ తగిలింది. వారి పర్యటనను





## రఘురామకృష్ణం రాజు స్థలం కబ్జా!

**ఫోర్జరీ సంతకాలతో డిప్యూటీ స్పీకర్ ల్యాండ్ ను మార్చేసిన మాఫియా**

**విశాఖలో నివ్వెర పరిచిన ఘటన**

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** భూ అక్రమాలకు అంతే లేకుండా పోతోంది. ఏకంగా ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఫోర్జరీ సంతకంతో ఆయన స్థలానికి పెట్టారు కొందరు. విశాఖ మధురవాడ భూ వివాదం కేసులు విశాఖపట్నం పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. రఘురామకృష్ణంరాజు స్థలానికి సంబంధించి 1989 నుంచి

మిగతా 2లో

## బొత్స హవాకు బ్రేక్!



**విజయనగరంలో వైసీపీని ఖాళీ చేయించే పనిలో టిడిపి**

**ప్రత్యేకంగా దృష్టి పెట్టిన లోకేష్**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కళా వెంకట్రావు, కిమిడి నాగార్జున లకు బాధ్యతలు**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైసీపీ సీనియర్ నేత బొత్సపై దృష్టి పెట్టింది కూటమి.

మిగతా 2, 3లో

## నేడు పల్స్ పోలియో కార్యక్రమం

**చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు.అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు





# రఘురామకృష్ణం రాజు స్థలం కబ్జా!

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే రఘురామకృష్ణం రాజు సంతకం ఫోర్జరీ, భూ కబ్జా కుట్ర జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ విషయాన్ని మధురవాడ సిఐ బాలకృష్ణ మీడియాకు వెల్లడించారు.

**35 ఏళ్ల క్రితం..**

1989లో రఘురామకృష్ణంరాజు మధురవాడ పరిధిలోని మారుతీ నగర్ లే అవుట్ లో ఒక విలువైన భూమిని కొనుగోలు చేశారు. అయితే ఆయన కొనుగోలు చేసిన ఐదు నెలలకే.. ఒక అపరిచిత వ్యక్తి రఘురామకృష్ణం రాజు పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి... సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫోర్జరీ సంతకంతో ఆ సైట్ ను సుబ్రమణ్య రాజు అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసేసాడు. ఆ ఫోర్జరీ డాక్యుమెంట్ ఆధారంగానే తదుపరి కాలంలో గొలుసుకట్టుగా 1991లో దంతులూరి సత్యనారాయణమ్మ పేరుతో.. తరువాత 2001లో గణపతి రాజు సాయి భాస్కర్ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగినట్లు పోలీస్ విచారణలో



తేలింది. ఇటీవల సదరు స్థలాన్ని శుభ్రం చేసేందుకు వెళ్లిన ప్రస్తుత హక్కుదారుల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

**20న కేసు నమోదు..**

అయితే తన భూమి కబ్జాకు గురైనట్టు గుర్తించిన రఘురామకృష్ణం రాజు పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 20న అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ రికార్డుల్లో ఉన్న సంతకం, ఒరిజినల్ సంతకం ఒకేలా కనిపిస్తున్నప్పటికీ.. అది రఘురామకృష్ణంరాజుది కాదని.. ఆ ముఠా అంతా కలిపి పక్కా స్కెచ్ తో ఫోర్జరీకి పాల్పడిందని ల్యాబ్ విశ్లేషణలో నిర్ధారణ అయింది.

**లోతుగా విచారణ..**

ఈ కేసును విశాఖ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మొదటి కొనుగోలు తారుగా ఉన్న సుబ్రహ్మణ్య రాజును అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. అసలు 1989లో రఘురామకృష్ణం రాజు స్థానంలో సభ్యుడిది స్టార్ కార్యాలయానికి వెళ్లి ఫోర్జరీ సంతకం పెట్టిన అజ్ఞాత వ్యక్తి ఎవరు? అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఏకంగా డిప్యూటీ స్పీకర్ భూమినే ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేయాలని చూసిన ఈ వ్యవహారంలో సూత్రధారులు, పాత్రధారులతోపాటు ల్యాండ్ మాఫియా పై గట్టిగానే దృష్టి పెట్టినట్లు పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు.

# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.

# అమరావతి ఉద్రిక్తం!

అడ్డుకున్న అమరావతి రైతులు కోడిగుడ్లతో దాడి చేశారు. రాళ్లు రావడంతో వైసీపీ నేతలు ప్రయాణిస్తున్న వాహనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. అయితే ఎన్ని రోజులు అమరావతి రైతులకు వ్యతిరేకంగా మాట్లాడిన వైసిపి నేతలు.. ఇప్పుడు అదే అమరావతికి భూముల సమీకరించడాన్ని వ్యతిరేకిస్తూ.. సి ఆర్ డి ఏ భూముల పరిరక్షణ పేరుతో పరిశీలనకు వెళ్లారు. అది ఉద్రిక్తంగా మారింది.

**చురుగ్గా పనులు..**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఎక్కడ పనులు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సిఆర్డిఏ భూముల పరిరక్షణ పేరుతో అమరావతి రైతులపై ప్రేమ కనబరిచారు. అమరావతి ప్రాంతంలో పర్యటించి భూ సమీకరణకు అడ్డు చెప్పే ప్రయత్నం చేశారు. వైసీపీకి చెందిన పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, అంబటి రాంబాబు తదితర నేతలు శనివారం ఉండవల్లి సెంటర్ వద్దకు చేరుకున్నారు. సి ఆర్ టి ఏ పరిరక్షణ అంటూ అమరావతి భూములను పరిశీలనకు అక్కడకు చేరుకున్నారు. స్థానిక అమరావతి రైతులు, టిడిపి సానుభూతిపరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గో బ్యాక్ వైసీపీ అంటూ నల్ల బ్యాడ్జీలతో వైసీపీ నేతల పర్యటనను రైతులు క్షేత్రస్థాయిలో అడ్డుకున్నారు. వైసిపి హయాంలో అమరావతిని నాశనం చేయడానికి ప్రయత్నం చేసి.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఎక్కడికి వచ్చారు అంటూ నిలదీశారు. కొందరు రైతులు ఆగ్రహంతో కోడిగుడ్లను విసిరారు. నిరసన తీవ్ర రూపం దాల్చడంతో ఇరువర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగి ఉండవల్లి సెంటర్ రణరంగంగా మారింది.

**వాహనాలపై దాడి..**

మరోవైపు వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు రాళ్లురవడంతో ఆయన వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అలాగే సిఆర్డిఏ పరిరక్షణ కమిటీ బృందంలోని కొందరు, గుర్తు తెలియని వ్యక్తులు పోలీసులపై రాళ్లు రువ్వినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ దాడిలో విధుల్లో ఉన్న పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని వ్యతిరేకించి.. ఇప్పుడు అదే అమరావతి రైతుల పేరుతో పరామర్శించేందుకు రావడం ఏంటని వైసీపీ నేతలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే నిరసనను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్న ఓ ఉన్నత పోలీసు అధికారిని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఏకంగా బూతులు తిడుతూ.. రౌడీ తరహాలో వెనక్కి నెట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంబటి రాంబాబు ఇటీవల కాలంలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అయితే వర్షాలు లేక అమరావతి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రాథమిక దశ దాటేస్తుండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఆందోళన వ్యక్తం అవుతోందని.. అందుకే ఇటువంటి పరామర్శల పేరుతో కుట్రలకు తెర లేపారని అమరావతి రైతులు ఆరోపిస్తున్నారు.

# తక్కువ ధరకు బంగారం అంటూ బురిడీ

## పారిపోతుండగా సూర్యాభాయ్ అరెస్ట్

హైదరాబాద్,జూన్: గోల్డ్ మ్యాన్ సూర్యభాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ అమాయకులను సూర్య భాయ్ బురిడీ కొట్టించాడు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే.. ఏకంగా బాధితులపై కేసు పెట్టాడు. చివరకు అసలు రంగు బయటపడటంతో పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గోల్డ్ మ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తక్కువ ధరకే విదేశీ బంగారం ఇస్తానంటూ అమాయకుల నుంచి సూర్య భాయ్ లక్షలాది రూపాయలను వసూలు చేసి భారీ మోసానికి తెరతీశాడు. గోల్డ్ మ్యాన్ మాటలు నమ్మి హిమాయత్‌నగర్, నీలోఫర్‌కు చెందిన బాధితులు దాదాపు రూ.30 లక్షలు ఇచ్చారు. అయితే బంగారం ఇవ్వకపోవడంతో సూర్య ఇంటికి వెళ్లిన బాధితులు.. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని కోరారు. దీంతో తన వద్ద ఉన్న మూడు ఐఫోన్లను ఇచ్చి వాటి విలువ రూ.10 లక్షలు అని, అలాగే రూ.20 లక్షల చెక్ ఇచ్చి బాధితులను పంపించేశాడు. అనంతరం బాధతులపైనే సూర్య భాయ్ తిరిగి పోలీసులకు ఫిర్యాదు చేశాను. తనను బెదిరించి ఫోన్ లాక్కెల్లారంటూ సూర్య భాయ్ పోలీసులను తెలిపారు. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజామన్ని బయటపెట్టారు. తక్కువ ధరకే బంగారం పేరుతో సూర్య భాయ్ మోసం చేశారంటూ అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును నారాయణగూడకు బదిలీ చేశారు. అయితే అరెస్ట్ భయంతో సూర్య భాయ్ హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా షాద్‌నగర్‌లో పోలీసులు పట్టుకున్నారు.

# తెలంగాణ భవన్ మాటేంటి?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ ఉండేందుకు.. కార్యకలాపాలు నిర్వహించేందుకు కీలకమైన తెలంగాణ భవన్ కు శ్రీకారం చుట్టారు కెసిఆర్. తన రెండో విడత పాలనలో ఢిల్లీలోని పట్టవుడి రోడ్డులో దీనికి శంకుస్థాపన చేశారు. 8 అంతస్తులతో ఈ భవనం నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించారు. 200 కార్లు, 500 బైకుల పార్కింగ్ సామర్థ్యంతో నిర్మించాలని ప్రణాళిక వేశారు. దీని నిర్మాణ బాధ్యతను ఎల్ అండ్ టీ కి అప్పట్లో అప్పగించారు. నాలుగు సంవత్సరాల్లో ఈ భవన నిర్మాణం పూర్తి చేయాలని ఒక లక్ష్యంగా పెట్టుకున్నారు. భారీ వరదలతో పాటు విపత్తులకు తట్టుకునే విధంగా అత్యాధునిక టెక్నాలజీని వాడుకోవాలని అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు. అయితే 2023లో గులాబీ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణం గురించి పట్టించుకోలేదు. అప్పటినుంచి అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి.

**కేంద్ర హోం శాఖ ఆదేశాలు..**

తాజాగా ఈ వ్యవహారంపై దృష్టి పెట్టింది కేంద్ర హోం శాఖ. ఈ భవన నిర్మాణానికి ఇప్పటివరకు ఇచ్చిన 300 కోట్ల రూపాయల లెక్కలు చెప్పాలని.. నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని తెలంగాణ అధికారులను హోంశాఖ వర్గాలు కోరినట్లు సమాచారం. కానీ ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ప్రస్తుతానికి ఏపీ భవన్ లోనే తెలంగాణ అధికారులు ఒక భాగాన్ని వినియోగించుకుంటున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చినప్పుడు ఏపీ భవన్ వైపు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటుంది. అయితే ఇప్పుడు తెలంగాణ భవన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని చెప్పాల్సి ఉంటుంది కేంద్రానికి.

# ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

దీనిలో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిందని, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను ఎన్నికల నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఆ సంఘం నుంచి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరి విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దని గుర్తింపు కార్మిక సంఘాల నేతలను కమిటీ లో చేర్చి విధివిధానాలు రూపొందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా, విలీన ప్రక్రియను కూడా వివాదాస్పదం చేసేలా వ్యవహరించడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కార్మికులు వాస్తవాలను గుర్తించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మాట మీద నిలబడే కాంగ్రెస్ ప్రభుత్వం విలీన ప్రక్రియ గురించి భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని గుర్తింపు సంఘం కార్మిక నేతలను కమిటీ లో చేర్చి విలీన విధివిధానాలు రూపొందించాలని భావిస్తుంది దీనిని సమస్త కార్మిక లోకం గమనించగలరని అన్నారు.

# రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ. 13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన , అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# సాయి కృష్ణ లాకప్ డెత్ పై సీరియస్!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో సంచలనం సృష్టించిన సాయి కృష్ణ లాకప్ డెత్ కేసుకు సంబంధించి జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ హక్కుల న్యాయవాది రామారావు ఇచ్చిన ఫిర్యాదు పై కమిషన్ స్పందించింది. ఏపీ డీజీపీతోపాటు విజయవాడ పోలీస్ కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. ఘోరమైన ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కస్టోడియల్ టార్చర్ ను దాచేందుకు.. మృత దేహాన్ని కాల్చివేసి.. ఆ బూడిదను నదిలో కలిపారని ఆరోపణలపై కమిషన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో అక్రమ నిర్బంధం, కస్టడీ హింస జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రాథమికంగా నిర్ధారించింది.

**చార్జ్ షీట్ తో స్పష్టం..**

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నారు కృష్ణలంక సీఐ నాగరాజు. ఓ కేసులో సాయి కృష్ణను అదుపులోకి తీసుకుంది టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం. తరువాత ఆయనను సీఐ నాగరాజుకు అప్పగించారు. అటు తర్వాత సాయి కృష్ణ కనిపించకుండా మానేశారు. ఈ తరుణంలో ఆయన తల్లి విజయలక్ష్మి పలుమార్లు పోలీసులను ఆశ్రయించింది. ఆమె పట్ల పోలీసులు అమానుషంగా మాట్లాడారు. దీంతో తన కొడుకు ఆచూకీ కోసం ఆమె హైకోర్టును ఆశ్రయించింది. అయితే హైకోర్టు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సాయి కృష్ణను కోర్టులో హాజరు పరచాలని ఆదేశాలు ఇచ్చింది. కానీ కేసు తీవ్రతను గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రత్యేక బృందం చాలా వేగవంతంగా విచారణ మొదలుపెట్టింది. కోర్టులో చార్జ్ షీట్ సైతం దాఖలు చేసింది. లాకప్ డెత్ తో సాయి కృష్ణ మరణించినట్లు పేర్కొంది. దీంతో పోలీసుల చేతుల్లో సాయి కృష్ణ మృతి చెందినట్లు నిర్ధారణ జరిగింది. ఈ తరుణంలోనే జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు అందింది.

**కీలక ఆదేశాలు..**

జాతీయ మానవ హక్కుల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. పోలీస్ స్టేషన్లోని సిసి ఫుటేజీని కావాలని డిలీట్ చేశారని ఆరోపణలు వస్తున్న క్రమంలో తక్షణమే రికవరీ చేయాలని ఆదేశించింది. నిజా నిజాలను నిగ్గు తేల్చేందుకు నదిలో కలిపిన బాధితుడి అస్థితులను వెతికి తీయాలని కమిషన్ సూచించింది. కుమారుడ్ని కోల్పోయి న్యాయం కోసం పోరాడుతున్న బాధితుడు తల్లి గాధ విజయలక్ష్మి కి పోలీసులు తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. సాక్షాలను తారుమారు చేయకుండా.. బాధితులకు ఎలాంటి హాని జరగకుండా చూడాలని పేర్కొంది.




# తెలంగాణ బిజెపికి చికిత్స!



(మొదటి పేజీ తరువాయి)

**ఆ రెండు రాష్ట్రాల ఫార్ములా..**

అయితే ఇంట గెలిచి రచ్చ గెలవాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ. అందుకే ఇప్పుడు పార్టీని చక్కదిద్దాలని చూస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా బీహార్ – బెంగాల్ ఫార్ములాను అమలు చేయాలని చూస్తోంది. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించి పదివేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే ఇప్పుడు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదివారం రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. పార్టీ బలోపేతంతో పాటు నాయకుల మధ్య సమన్వయం పెంచడం, త్వరలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన రాష్ట్ర నేతలతో చర్చిస్తారు. త్వరలో జిహెచ్ఎంసి, సైబరాబాద్, మల్కాజిగిరి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. వాటిని సెమీఫైనల్స్ గా భావిస్తోంది బిజెపి. అన్ని కార్పొరేషన్ లలో విజయం సాధించి.. గట్టిపట్టు పెంచుకోవాలని చూస్తోంది.

**పార్టీలో చక్కదిద్దాలని..**

ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దాలని బిజెపి నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా పార్టీలో పరిస్థితులపై హైకమాండ్ నివేదికలు తెప్పించుకుంది. అయితే ఢిల్లీకి పిలిపించి రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశం చేసిన మార్పు రాలేదు.. అందుకే ఇప్పుడు జాతీయ అధ్యక్షుడు నేరుగా రంగంలోకి దిగుతున్నారు. పార్టీలో పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవారు క్రియాశీలకంగా పని చేయడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో జాతీయ అధ్యక్షుడు పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా పార్టీలో గాడి తప్పిన పరిస్థితులను చక్కదిద్ది.. నేతలకు జాతీయ అధ్యక్షుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తారని తెలుస్తోంది. పార్టీలో రాబోయే ఈ రోజులు కీలకం అని చెప్పవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# బొత్స హవాకు బ్రేక్!



(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. ఇటీవల బొత్స వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కాపు రాజకీయంతో కాక రేపుతున్నారు. ఈ తరుణంలో బొత్సను వచ్చే ఎన్నికల నాటికి నిర్వీర్యం చేయాలన్న ఆలోచనతో ఉన్నారు లోకేష్. 2024 ఎన్నికల్లో పక్క వ్యూహంతో విజయనగరం జిల్లాలో బొత్స హవా కు బ్రేక్ వేశారు. 2029 ఎన్నికల నాటికి సైతం బొత్స దూకుడుకు కళ్లెం వేయాలని చూస్తున్నారు. అందుకే విజయనగరం జిల్లాలో వైసీపీని ఖాళీ చేయాలన్న ప్రణాళికతో పని చేస్తున్నారు. ఆ బాధ్యతను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కిమిడి నాగార్జున లకు అప్పగించారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు సహకారంతో బొత్స ఫ్యామిలీ హవాకు పూర్తిగా బ్రేకులు వేయాలని భావిస్తున్నారు.

**అనతి కాలంలోనే రాష్ట్ర నేతగా..**

విజయనగరం అంటేనే బొత్స హవా నడుస్తుంది. ఒక సాధారణ కోపరేటివ్ సొసైటీ చైర్మన్గా ప్రస్థానం ప్రారంభించిన బొత్స అనతి కాలంలోనే రాష్ట్ర నేతగా ఎదిగారు. 1999లో బొబ్బిలి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు.. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 5 ఎంపీ స్థానాలను మాత్రమే కైవసం చేసుకుంది. అందులో బొత్స ఒకరు కావడం గమనార్హం. అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి తన టీం లో బొత్సను తీసుకున్నారు. 2004 ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు బొత్స. రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి అయ్యారు. 2009లో రెండోసారి అయ్యారు ఎమ్మెల్యేగా. మళ్లీ క్యాబినెట్ లోకి తీసుకున్నారు రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో బొత్స పేరు ముఖ్యమంత్రి పదవికి వినిపించింది. అయితే అనూహ్యంగా ఆయనకు ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా అవకాశం దక్కింది. అయితే 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చాలామంది కాంగ్రెస్ నేతలు దూకారు. బొత్స మాత్రం అదే పార్టీలో కొనసాగారు. అయితే 2019 ఎన్నికల్లో బొత్స వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**ఆ మూడు నియోజకవర్గాలపై ఫోకస్..**

విజయనగరం జిల్లాలో చీపురుపల్లి నుంచి బొత్స, గజపతినగరం నుంచి ఆయన సోదరుడు అప్పల నరసయ్య, నెల్లిమర్ల నుంచి సమీప బంధువు అప్పలనాయుడు 2019 ఎన్నికల్లో గెలిచారు. మరోవైపు మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్ అయ్యారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయింది బొత్స ఫ్యామిలీ. అయినా సరే ఆ ఫ్యామిలీ హవా నడుస్తూనే ఉంది. ఈ పరిస్థితుల్లో లోకేష్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అప్పల నరసయ్య పై గెలిచిన కొండపల్లి శ్రీనివాస్ రావు కు మంత్రి పదవి ఇచ్చారు. కిమిడి నాగార్జునకు డిసిసిబి చైర్మన్ పదవిస్తూ టిడిపి జిల్లా పగ్గాలు అందించారు. అయితే ఇప్పుడు టిడిపి నేతలు సమన్వయంతో వ్యవహరిస్తూ చీపురుపల్లి, నెల్లిమర్ల, గజపతినగరంలో వైసీపీని ఖాళీ చేయించే పనిలో పడ్డారు. వందల కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరుతుండడంతో.. బొత్స కుటుంబ హవా కు పూర్తిగా బ్రేక్ పడినట్టేనని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**భువనగిరిలో ఎరువులు, విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు**

**రూ.3 లక్షల ఎరువుల నిల్వలకు స్టాప్ సేల్ ఆర్డర్**

**జిల్లా వ్యవసాయశాఖ అధికారి పివి రమణారెడ్డి**

**ఆత్మకూరు(ఎం),జూన్27/క్రైమ్ మిర్రర్:** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. భువనగిరి పట్టణంలో ఎరువులు, విత్తన దుకాణాలపై శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి పి.వి. రమణారెడ్డి, భువనగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజాజ్ అతిఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో పలు దుకాణాల్లో లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు, బిల్లులు, ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా భువనగిరిలోని శ్రీరంగ చంద్రశేఖర్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణంలో ఎరువులకు సంబంధించిన 'ఓ' ఫారం (ఖీశీతీఎ-హా) ప్రదర్శనలో లేకపోవడం అధికారులు గుర్తించారు. దీంతో దుకాణంలో ఉన్న సుమారు రూ.3 లక్షల విలువైన ఎరువుల నిల్వలపై స్టాప్ సేల్ ఆర్డర్ జారీ చేయాలని భువనగిరి మండల వ్యవసాయాధికారికి జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇతర ఎరువులు, విత్తన దుకాణాలను కూడా తనిఖీ చేసిన అధికారులు, ఎరువులు, విత్తనాల చట్టాలకు అనుగుణంగా అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ అధికారి మల్లేశం, (టెక్నికల్) ఎస్. పావని, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం

**మేకను ఎత్తుకెళ్లిందంటున్న గ్రామస్థులు**

నిజామాబాద్,జూన్: జుక్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. గ్రామ శివారులో మేత మేస్తున్న గొర్రెల గుంపులోకి వచ్చిన చిరుత.. ఓ మేకపిల్లను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు అక్కడ కనిపించిన అడుగుజాడలను పరిశీలించి అవి చిరుత పాదాలేనని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో రైతులు, పశువుల కాపరులు, గ్రామ ప్రజలు ఒంటరిగా పొలాలు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, చిరుత కనిపించినా లేదా ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామ పరిసరాల్లో చిరుత సంచారం నేపథ్యంలో స్థానికుల్లో

# గోదావరి వరదలపై అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశర చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణెళిశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.

# సిగాచీ బాధితులకు పూర్తి న్యాయం చేయాలి



**జూన్ 30 సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**జూన్ 30న హరీష్ రావు పటాన్చెరు పర్యటన**

**బాధితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

**పాశమైలారంలో సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**బాధితులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని నాయకుల హామీ**

పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 27: పటాన్చెరు పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర పేలుడు ఘటనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, జూన్ 30న నిర్వహించనున్న సంస్మరణ సభ పోస్టర్‌ను శనివారం పాశమైలారంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మోటే సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిగాచీ పేలుడు ఘటన జరిగి ఏడాది గడిచినా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1 కోటి నష్టపరిహారం పూర్తిగా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పూర్తి నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూన్ 30న మాజీ మంత్రి హరీష్ రావు పటాన్చెరు కు వచ్చి బాధిత కుటుంబాలతో కలిసి సంస్మరణ సభలో పాల్గొని సంఘీభావం ప్రకటిస్తారని తెలిపారు. బాధిత కుటుంబాలు, కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవల

**గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా**

గాంధనగర్: రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది డ్రైవర్లు ఈ యాప్‌లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు.

## అమీనాపూర్‌లో మహిళ, ఇద్దరు పిల్లలతో అదృశ్యం

**జాగదొరక్కపోవడంతో కటుఉంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు**

నిజామాబాద్:వేల్పూర్ మండలం అమీనాపూర్‌లో మహిళ సహా ఇద్దరు చిన్నారులు అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఓ మహిళ తన కుమారుడు, కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడం సంచలనం సృష్టిస్తోంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 25న వేల్పూర్‌కు వెళ్తున్నట్లు చెప్పి ఇద్దరు పిల్లలతో సదరు మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే రాత్రి అయినా ఆమె ఇంటికి తిరిగి రాలేదు. మహిళ సెల్‌ఫోన్‌కు పలుమార్లు కాల్ చేసినా స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎంత వెతికినా ఎక్కడా ఆమె జాడ తెలియరాలేదు. దీంతో బంధువులు, పరిచయస్తుల వద్ద ఆరా తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి వేల్పూర్ పోలీసులను బాధిత కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ, చిన్నారుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు. వారి వివరాలు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని వేల్పూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయకృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కుల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో దృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి

## ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా ?



కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

ఈ ప్రపంచంలో ప్రతి మనిషీ ఒక అద్భుతమైన సృష్టి. ప్రతి గుండె చప్పుడులో ఒక వినూత్న రాగం, ప్రతి ఆలోచనలో ఒక కొత్త లోకం దాగుంటుంది. అయితే, నేటి హై టెక్, అల్ట్రా మోడరన్ డిజిటల్ యుగంలో మనిషి తన నైజాన్ని, తన అసలు సిసలైన గుర్తింపును మర్చిపోతున్నాడు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇతరుల జీవితాలను అనుకరించే కాపీ క్యాట్ సంస్కృతిలో మునిగిపోతూ, తన అమూల్యమైన జీవితాన్ని ఫేక్ గ్లామర్ కోసం త్యాగం చేస్తున్నాడు.

## అనుకరణల అరణ్యంలో...

# అస్తిత్వ అన్వేషణ!



అనుకరణ అంటే కేవలం ఇతరుల వస్త్రధారణను కాపీ కొట్టడం లేదా వారి మాటలను మక్కీకి మక్కీ దించడం మాత్రమే కాదు. అది ఒక తీరని మానసిక వ్యసనం, ఒక ప్రమాదకరమైన జీవన శైలి. మన చుట్టూ ఉన్న సమాజాన్ని ఒక్కసారి పరిశీలిస్తే ప్రతి ఒక్కరూ ఎవరో ఒక సెలబ్రిటీ లాగో, ఇన్‌ఫ్లుయెన్సర్ లాగో ( బ త ˇ క ా ల ని తా వ త్ర యం వ డం తం న్నారం. తమకంటూ ఒక ప్రత్యేక శైలిని నిర్మించుకోవాలనే స్పృహను కోల్పోతున్నారు. ఈ ప్రత్యేక కథనం, ఆ గుడ్డి అనుకరణ వెనుక ఉన్న అంధకారాన్ని విశ్లేషిస్తూ, స్వీయ వ్యక్తిత్వం అనే కాంతిరేఖ ఎంత అవసరమో నొక్కి చెబుతోంది.నేటి స్మార్ట్‌ఫోన్ యుగంలో సోషల్ మీడియా ఒక సరికొత్త రంగుల ప్రపంచాన్ని సృష్టించింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వ్లాగ్స్, ఫేస్‌బుక్ లైక్‌ల మోజులో పడి నేటి తరం కొట్టుకుపోతోంది. ఈ వేదికలు ప్రపంచాన్ని మన చేతుల్లోకి తెచ్చిన మాట వాస్తవమే అయినా, అదే సమయంలో మిలియన్ల మంది యువతను తమ సొంత మూలాల నుండి వేరు చేస్తున్నాయి. ఎవరో స్క్రీన్ మీద చూపించే విలాసవంతమైన లగ్జరీ లైఫ్‌స్టైల్ చూసి, లోపల ఏముందో తెలియకుండానే ఆ జీవితం కోసం వెంపర్లాడుతున్నారు. ఒక అమ్మాయికి అద్భుతమైన సాహిత్యం చదివే అలవాటు ఉంటే, ఆమె దాన్ని పక్కనపెట్టి కేవలం వ్యూస్ కోసం ఫ్యాషన్ వ్లాగింగ్ వైపు పరుగులు తీస్తోంది. అలాగే, ఒక పల్లెటూరి యువకుడు తనకు ఎంతో ఇష్టమైన, లాభదాయకమైన వ్యవసాయాన్ని వదిలేసి, ఏదో ఒక నగరంలో కార్పొరేట్ బానిసగా బ్రతకడానికి సిద్ధపడుతున్నాడు. ఎందుకు? కేవలం సమాజంలో కూల్ అనిపించుకోవడానికి, నాలుగు లైక్‌లు సంపాదించడానికి! కానీ, క్షణకాలం పాటు వచ్చే ఆ వర్చువల్ లైక్స్ మనసుకు నిజమైన ప్రశాంతతను ఇస్తాయా? ఆత్మకు తృప్తిని మిగులుస్తాయా? అంటే సమాధానం లేదు అనే వస్తుంది.మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం, అనుకరణ అనేది శైశవదశలో సహజమైన ప్రక్రియ. పిల్లలు పెద్దలను చూసి మాట్లాడటం, నడవడం నేర్చుకుంటారు. సామాజికంగా మనుగడ సాగించడానికి సమాజ నియమాలను అనుసరించడం అవసరమే. కానీ, ఆ అనుకరణే ఒక వ్యసనంగా మారి, వ్యక్తిగత ఆలోచనా శక్తిని చంపేస్తేనే అసలు ముప్పు మొదలవుతుంది. మన చరిత్రను ఒక్కసారి తిరగేస్తే మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రవీంద్రనాథ్ ఠాగోర్ వంటి మహనీయులు ఎవరినైనా గుడ్డిగా అనుకరించారా? వారు సమాజం నుండి జ్ఞానాన్ని గ్రహించారు, కానీ తమదైన సరికొత్త సిద్ధాంతాలను, మార్గాలను నిర్మించుకున్నారు. అందుకే వారు కాలగర్భంలో కలిసిపోకుండా, చరిత్ర పేజీల్లో అమరులయ్యారు. తెలుగు సాహిత్య లోకంలో విప్లవం సృష్టించిన గురజాడ అప్పారావు, మహాకవి శ్రీశ్రీ గానీ తమ కాలానికి భిన్నంగా, సరికొత్త పంథాలో ఆలోచించారు కాబట్టే నేటికీ మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.సొంత వ్యక్తిత్వం, అస్తిత్వం లేని వ్యక్తుల్లో తీవ్రమైన ఆందోళన , డిప్రెషన్, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా పెరుగుతాయని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. మనం కాని ఒక వ్యక్తిలా సమాజం ముందు నిరంతరం నటించడం అనేది మానసిక శక్తిని పూర్తిగా హరించివేస్తుంది. దీనివల్ల ఇంపోస్టర్ సిండ్రోమ్ వంటి మానసిక సమస్యలు తలెత్తుతాయి. తాము సాధించిన విజయాలు తమవి కాదనే భయం, ఎక్కడ తమ అసలు రూపం బయటపడుతుందో అనే ఆందోళన వారిని వెంటాడుతుంటాయి. పైగా, ఇతరుల వలే హై-ఫై జీవితాన్ని గడపాలని, తమ ఆర్థిక పరిమితులను మించి అప్పులు చేయడం, విలాసాలకు ఖర్చు పెట్టడం వల్ల చివరకు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా పూర్తిగా చితికిపోతున్నారు.ఎదుటివాని జీవితాన్ని కాపీ కొట్టడం కాదు జీవితం నీలో దాగున్న అసలైన వెలుగును విశ్వానికి పరిచయం చేయడమే నిజమైన జీవన పరమార్థం.తెలుగు నాట నేటి యువతరం అత్యంత ప్రతిభావంతమైనది, సృజనాత్మకతతో ఉరకలెత్తేది. ఎందరో రైతుల బిడ్డలు గ్లోబల్ కంపెనీలకు సీఈఓలుగా ఎదుగుతున్నారు, ఐఐటీలలో టాప్ ర్యాంకులు సాధిస్తున్నారు. మహిళలు అంతరిక్ష పరిశోధనల్లో తమ ముద్ర వేస్తున్నారు. కానీ, మరోవైపు మెజారిటీ యువత మాత్రం ఒక సెలబ్రిటీ వేసుకున్న డ్రెస్సో, యూట్యూబర్ చేసిన ప్రాంక్ వీడియోనో చూసి, తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. టెన్త్ క్లాస్ పిల్లలు పుస్తకాల కంటే సోషల్ మీడియాలో తమ ఫాలోవర్స్ కౌంట్ పెరగడం లేదని కుంగిపోతున్నారు. ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు చదువును గాలికొదిలేసి, రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోయే కంటెంట్ క్రియేటర్స్ కావాలని కలలు గంటున్నారు. ఇది కేవలం ఒక తాత్కాలికమైన రంగుల భ్రాంతి మాత్రమే. ప్రతి యువతీ యువకుడు తమలోని నైపుణ్యాన్ని గుర్తించాలి. ఒకే తోటలో అన్ని రకాల మొక్కలు ఉంటేనే అందం, ఒక్కో పొలంలో ఒక్కో రకమైన పంట పండటమే ప్రకృతి నియమం.మన తెలుగు సంస్కృతి, భాష ఎంతో వైభవమైన వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. పోతన రాసిన అమృతం లాంటి భాగవతం, తిక్కన మహాభారతం, నన్నయ శబ్దశాసనం మన ఆలోచనలకు బలమైన పునాదులు వేశాయి. కానీ, దురదృష్టవశాత్తూ నేటి తరం ఈ అద్భుతమైన సంస్కృతిని వదిలేసి, పాశ్చాత్య నాగరికతను గుడ్డిగా అనుకరించడమే ఒక స్టేటస్ సింబల్ గా భావిస్తోంది. ఆధునిక ప్రపంచాన్ని చూడాలి, కొత్త విషయాలు నేర్చుకోవాలి, గ్లోబల్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి అందులో ఎలాంటి తప్పు లేదు. కానీ, ఆ క్రమంలో మన సొంత మూలాలను, అమ్మ భాషను, సంప్రదాయ విలువలను కోల్పోకూడదు. ప్రపంచానికి సాంకేతికతను నేర్పుతూనే, మన సంస్కృతిని సగర్వంగా చాటడమే నిజమైన పురోగతి.సొంత వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడానికి కొన్ని జీవన సూత్రాలను అలవర్చుకోవాలి.ప్రతిరోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ఆత్మపరీక్ష చేసుకోవాలి. మనకు నిజంగా ఏం కావాలి, మన లక్ష్యాలేంటో స్పష్టత తెచ్చుకోవాలి. ఎవరైనా ఒక ట్రెండ్ క్రియేట్ చేయగానే దాన్ని గుడ్డిగా ఫాలో అవ్వకుండా, ఇది నాకు సెట్ అవుతుందా? అని ప్రశ్నించడం నేర్చుకోవాలి. భగవంతుడు ప్రతి ఒక్కరికీ ఒక విలక్షణమైన టాలెంట్ ఇచ్చాడు. దాన్ని గుర్తించి, మెరుగుపరుచుకోవాలి. ఇతరులతో మనల్ని పోల్చుకోవడం వల్ల అసంతృప్తి తప్ప ఏమీ మిగలదు. నిన్నటి మనకంటే నేడు ఎంత మెరుగయ్యామనేదే ముఖ్యం.అనుకరణల వలయంలో బ్రతకడం అంటే మనకు మనమే ద్రోహం చేసుకోవడమే. ఈ సమాజానికి ఒక డూప్లికేట్ సెలబ్రిటీ కంటే, ఒక ఒరిజినల్ సామాన్యుడే ఎంతో గొప్పవాడు. మీరు ఒక రైతు కావచ్చు, ఇంజనీర్ కావచ్చు, ఒక సాధారణ గృహిణి కావచ్చు ,ఈ సృష్టిలో మీకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ స్థానాన్ని వేరొకరితో భర్తీ చేయకండి. ఈ క్షణమే ఒక్క నిమిషం ఆగి మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.నేను నిజంగా నాలాగే బ్రతుకుతున్నానా? లేక ఇతరుల మెప్పు కోసం ముసుగు వేసుకున్నానా? అని. ఆ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం దొరికినప్పుడే మీ జీవితంలో కొత్త అధ్యాయం మొదలవుతుంది. ముసుగులు తొలగించి, మిమ్మల్ని మీరు ఆవిష్కరించుకోండి. ఈ ప్రపంచం మీలోని అసలైన వెలుగు కోసం ఎదురుచూస్తోంది!




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

### కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల



ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఈ క్రిమినల్ కేసు పక్రియ ఇలా ఉండగా.. దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

# సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు

## బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి సేవలు చిరస్మరణీయం.. డీఈఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డికి శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వెంకట్రామ్ రెడ్డిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, విధి నిర్వహణలో సమయపాలన, పారదర్శకత, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేస్తూ ఉపాధ్యాయులు, సహోద్యోగులు, అధికారులు, ప్రజలందరి మన్ననలు పొందారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఫైల్‌ను నిశితంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా వేగంగా పరిష్కరించడంలో వెంకట్రామ్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు



ఉందని డీఈఓ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ పనితీరు మెరుగుపడటంలో, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో ఆయన చేసిన సేవలు విశేషమని అన్నారు. జూనియర్ ఉద్యోగులకు మార్గదర్శకుడిగా వ్యవహరిస్తూ, సేవాభావంతో పనిచేసిన ఆయన అందరికీ ఆదర్శప్రాయమైన ఉద్యోగిగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది ప్రభుత్వ సేవలకు ముగింపు మాత్రమేనని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్న డీఈఓ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రశాంత జీవితం గడపాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ తరఫున వెంకట్రామ్ రెడ్డి అందించిన విశిష్ట సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తన అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహోద్యోగులు వెంకట్రామ్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనతో గడిపిన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో వెంకట్రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు, నోడల్ అధికారి కురుమయ్య, అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, టెస్ట్‌బుక్ మేనేజర్ నరసింహులు, సెక్టోరియల్ అధికారులు శోభారాణి, కిరణ్ కుమార్, వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్, వెంకటేశ్వర శెట్టి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.


# సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ నేత పిల్లి రామరాజు యాదవ్ బహిరంగ లేఖ!

నల్లగొండ, క్రైమ్ మిర్రర్ బ్యూరో: నల్లగొండకు రెండోసారి ముఖ్యమంత్రి హోదాలో వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ బహిరంగ లేఖ రాశారు. నల్లగొండ ప్రజల తరఫున 11 కీలక అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నల్లగొండకు రావడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో జిల్లాకు కొత్తగా ఏ అభివృద్ధి జరిగిందో ప్రజలకు చెప్పాలని రామరాజు యాదవ్ ప్రశ్నించారు. నల్లగొండ సమస్యలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని, స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నల్లగొండ-ముషంపల్లి రహదారి, డీవీకే రోడ్డు నుంచి అక్కలాయిగూడెం, గంధంవారిగూడెం, నడ్డివారిగూడెం వరకు రోడ్లు, కేశిరాజుపల్లి-పాతపల్లి-శేషమ్మగూడెం రహదారి పనులు ఇంకా పూర్తికాకపోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. గ్రామాల్లో శంకుస్థాపనలు చేసిన అనేక రోడ్లు ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. శేషమ్మగూడెం-నల్లగొండ మధ్య తత్వా వాగుపై కల్వర్టు నిర్మాణం ఎప్పుడు



పూర్తవుతుందని ప్రశ్నించిన ఆయన, ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని కోరారు. నగరంలోని క్లాక్ టవర్ నుంచి రామగిరి, రైల్వే ఫ్లైఓవర్ వరకు రోడ్ల దుస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న జాతీయ రహదారి పనులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకోవడం సరికాదని అన్నారు. అలాగే నిర్మాణం పూర్తై ఎనిమిదేళ్లు గడిచినా డబుల్ బెడ్రూం ఇళ్లను పేదలకు కేటాయించకపోవడాన్ని తప్పుబట్టారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ సప్లై పనులకు కేంద్ర నిధులు మంజూరయ్యాయని, అయినప్పటికీ పనుల నాణ్యతపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపైనా ఆయన ప్రశ్నలు సంధించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతు భరోసా, పెన్షన్ల పెంపు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల హామీలు పూర్తిగా అమలు కాలేదన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగిందని, తాలు పేరుతో కోతలు పెట్టి రైతులను నష్టపరిచారని ఆయన విమర్శించారు. రేపు సీఎం సభకు వచ్చే ప్రతి నల్లగొండ వాసి ఈ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ఇచ్చిన హామీల అమలుపై సమాధానం కోరాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



## తెలంగాణ ఉద్యమానికి అంకితభావంతో సేవలందించిన గొట్టిముక్కల పద్మారావుకు కల్వకుంట్ల కవిత నివాళి

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి...ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి

**కూకట్ పల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు, ప్రముఖ సినీ నిర్మాత, సీనియర్ రాజకీయ నాయకుడు దివంగత గొట్టిముక్కల పద్మారావు మరణం పట్ల తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె దివంగత పద్మారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఓదార్పునిచ్చారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులతో కలిసి గొట్టిముక్కల పద్మారావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపడంలో, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. రాజకీయ రంగంతో పాటు సినీ రంగంలోనూ ఆయన తనదైన ముద్ర వేసి ప్రజల గౌరవాన్ని పొందారని అన్నారు. అంకితభావం, నిబద్ధత, ప్రజల పట్ల సేవా దృక్పథంతో సాగిన ఆయన జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కవిత పేర్కొన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, రాజకీయ రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.



## బాలాపూర్ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ బాలాపూర్ 62వ డివిజన్ బాలాపూర్ లో నిర్వహించిన శ్రీ బొడ్రాయి దేవత ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ బొడ్రాయి దేవత ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా పూజలు చేసిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు యేల్మెటి అమరేందర్ రెడ్డి కి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్లెం ఎల్లారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, కల్లెం శ్రీధర్ రెడ్డి, వంగేటి మధుసూధన్ రెడ్డి, మేకల సంజీవ తధితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్-16 పరిధిలో ఇంటింటి సర్వే కార్యక్రమం శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, బి ఎల్ ఓ సూపర్వైజర్లతో కలిసి జిల్లెలగూడ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి కార్యక్రమం అమలును ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే పనుల పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక మరియు నిర్వహణ సమస్యలు, ప్రజల స్పందన వంటి అంశాలను బూత్ లెవల్ అధికారులతో సమీక్షించి అవసరమైన సూచనలు అందించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ స్థానిక నివాసులతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశ్యం మరియు ప్రాముఖ్యతను, ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా తయారు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని, ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బిఎల్వో లకు సమర్పించాలని, అదేవిధంగా, పేరు మార్పులు, చిరునామా సవరణలు, కొత్తగా ఓటు నమోదు, మరియు అనర్హుల వివరాల తొలగింపు వంటి అంశాల్లో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బాలరాజ్, నర్సింహా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## గోండుగూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యా సామగ్రి పంపిణీ

### 'అమ్మ ఆదర్శం యూత్' సేవలకు ప్రశంసలు

**మందమర్రి జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థులు విద్యనే ఆయుధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని 'అమ్మ ఆదర్శం యూత్' ప్రతినిధులు పిలుపునిచ్చారు.



మందమర్రి సర్కిల్ పరిధిలోని కాసిపేట మండలం గోండుగూడా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, కంపాస్ బాక్సులు, పెన్సిళ్లు, పలకలు, బలపాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. "నువ్వు గౌరవించే స్థాయి నుంచి నిన్ను గౌరవించే స్థాయికి తీసుకెళ్లే శక్తి ఒక్క చదువుకే ఉంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించి, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో 'అమ్మ ఆదర్శం యూత్' వ్యవస్థాపకుడు బండారి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సుమన్, సభ్యులు అందె శ్రీకాంత్, ఆత్రం సంజీవ్, ఉపాధ్యాయురాలు శ్రీలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించిన 'అమ్మ ఆదర్శం యూత్' సభ్యులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన మునుగోడు నియోజకవర్గ బీజేపీ సర్పంచులు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 27(క్రైమ్ మిర్రర్ ):** మునుగోడు నియోజకవర్గ బి ఎల్ ఎ -2ల అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గానికి విచ్చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ బీజేపీ సర్పంచులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం విడుదల చేస్తున్న ఎంజీఎం ఆర్ఇజిఎస్ నిధులను స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పక్షపాత ధోరణితో కేవలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు మాత్రమే మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ పథకం నిధులను అన్ని గ్రామాలకు సమానంగా కేటాయించకుండా, రాజకీయ ప్రాతిపదికన పంపిణీ చేయడం వల్ల బీజేపీ ఇతర పార్టీల సర్పంచులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. ఈ పక్షపాత వైఖరి కారణంగా ఆయా గ్రామాల ప్రజలు అభివృద్ధి ఫలాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు



.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో కేంద్ర నిధులను విడుదల చేస్తుంటే, స్థానిక స్థాయిలో రాజకీయ వివక్ష చూపడం ద్వారా మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరుగుతోందని సర్పంచులు రాకేష్ రెడ్డికి వివరించారు. ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజులా రెడ్డి, సుర్వి సౌజన్య రాజు గౌడ్, కైరం కొండ స్వప్నఅశోక్,ముదిగొండ ఆంజనేయులు,ఉప్పల రమేష్ గౌడ్,తంగెళ్ల వెంకటేష్,నందగిరి వెంకటేష్ గౌడ్,బోయ మహేందర్ మణికుమార్, మంటిపల్లి మణిమాలశ్రీశైలం తదితర సర్పంచులు పాల్గొన్నారు




## నకిలీ ఓటర్లను గుర్తించడానికి సవరణ : ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:**నకిలీ ఓటర్లను తీసివేయడానికి ఓటరు జాబితా సమగ్ర సవరణ చేయడం జరుగుతుందని ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గుర్తుకు తెచ్చారు.మండల కేంద్రంలోని మణి ఫంక్షన్ హాల్ లో బీజేపీ ఆధ్వర్యములో మునుగోడు నియోజకవర్గ , లెవల్ ఏజెంట్స్ బి ఎల్ ఏ 2 అవగాహన సదస్సు ఇంచార్జీ పాగా చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గోని కార్యకర్తలకు అవగాహన కల్పించారు...నరేంద్ర మోదీ పాలనలో విశ్వ గురువుగా అవతరిస్తుందని అన్నారు. నకిలీ ఓటర్లను గుర్తించి తొలగించడానికి పకడ్బందిగా పనిచేస్తుందన్నారు. గంగిడి మనోహర్ రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, దోనురు వీరారెడ్డి, దూడల బిక్షం గౌడ్,మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.జిల్లా ,నియోజకవర్గ,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లెల్లగూడలోని లార్డ్స్ హై స్కూల్ లో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలు అలవడాలని, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఈ ఎన్నికలను నిర్వహిస్తున్నామని, రాజకీయ నాయకులు ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తారు, ప్రజాస్వామ్య పద్ధతులు ఎలా అమలవుతాయో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించి, భవిష్యత్తులో దేశానికి అవసరమైన సమర్థ నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ ఎంతో సమర్థవంతంగా ఈ ఎన్నికలను నిజమైన శాసనసభ ఎన్నికలను తలపించే విధంగా నిర్వహించారని ప్రశంసించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని ప్రజాస్వామ్య విలువలను ఆచరణలో నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు, ఇతర విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ మరియు పాఠశాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలిచాయి.

## వర్షం కోసం వరుణ దేవునికి ప్రత్యేక పూజలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పరిధిలోని బోయగుబ్బమరియు మొగిలిదొరి గ్రామంలో వరుణ దేవుని కృప కోసం గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి, వ్యవసాయ సాగు పనులు ఆలస్యమవుతుండటంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సాంప్రదాయం ప్రకారం బోయగుబ్బ గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి, ఉపసర్పంచ్,వార్డు సభ్యుల మరియు ముఖ్యాఅథిది తెలంగాణ భవన్ డిప్యూటీ సెక్రెట్టరీ కంచర్లవేంకటరెడ్డి పాపిరెడ్డి గ్రామస్తులంతా ఏకమై స్థానిక బోడ్రాయికి, గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేశారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రొబేషనరీ డీఎస్పీలకు పోష్ చట్టం, మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు





**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ పోలీస అకాడమీ సెమినార్ హాల్--2లో శనివారం ప్రొబేషనరీ డీఎస్పీ అధికారుల కోసం పని ప్రదేశాల్లో మహిళల భద్రత--పోష్ చట్టం అమలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు పాల్గొన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా సీఐడీ డీజీపీ చారు సిన్హా హజరైయ్యారు. పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ(పోష్) చట్టం గురించి సమగ్రంగా వివరించారు. మహిళలు ఉద్యోగ స్థలాలల్లో ఎదుర్కొనే అనేక రకాల లైంగిక వేధింపులు ప్రత్యేక్షంగానే కాకుండా, మాటలు, ప్రవర్తన, సంకేతాలు లేదా ఇతర అనుచిత వ్యవహారాల రూపంలో కూడా ఉంచడవచ్చని తెలిపారు. అలాంటి సంఘటనలను మహిళలు సకాలంలో గుర్తించి, చట్టపరంగా అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. వివిధ వాస్తవ ఉదాహరణల ద్వారా పోష్ చట్టం ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అధికారి మహిళలకు సురక్షితమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించే బాధ్యతను గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విమెన్ సేఫ్టీ వింగ్ కౌన్సిలర్ ఇషా శర్వాణి మహిళలు తమ ఉద్యోగ జీవితంలో ఎదుర్కొనే మానసిక, సామాజిక, వృత్తిపరమైన సవాళ్లు, లైంగిక వేధింపుల వివిధ రూపాలు, వాటిని ఎదుర్కొనే విధానాలపై ఉదాహరణలో సోదాహరణంగా వివరించారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ విషయంలో పోలీసు అధికారులు చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించి, సమాజంలో కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు సురక్షితమైన, గౌరవ ప్రధమైన కార్యాలయ వాతావరణం కల్పించడంలో పోలీసు అధికారుల పాత్ర అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సతీష్ లైజన్ అధికారిగా వ్యవహరించారు.



## ఇంటింటికి ఓటర్ల ఎన్యూమరేషన్ ఫామ్‌ల పంపిణీ

**గండిపేట(క్రైం మిర్రర్):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమం అత్తాపూర్ సర్కిల్ పరిధిలో ముమ్మరంగా కొనసాగుతుంది. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా అధికారులు ఈ ప్రత్యేక డైవర్‌ను నిర్వహిస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, కాటేదాన్ డివిజన్‌లలో బిఎల్ఓ, బిఎల్ఏలు కలిసి ఎన్యూమరేషన్ ఫామ్‌లను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న అధికారులు యప్రతి ఓటరుకు ఒక జత(రెండు) ఎన్యూమరేషన్ ఫామ్‌లను అందజేస్తున్నారు. ఓటర్లు ఆ ఫారాలలో సూచించిన విధంగా తమ పూర్తి వివరాలను సరిగ్గా నింపి, వాటికి రెండు పాస్పోర్ట్? సైజు కలర్ ఫోటోలను జత చేయాల్సి ఉంటుందని వివరిస్తున్నారు. ఓటర్లు పూర్తి చేసిన ఫామ్‌లను బీఎల్‌వోలు తిరిగి ఇంటికి వచ్చినప్పుడు వారికి అందజేయాలన్నారు. అలా వచ్చే సమయంలో ఒక ఫామ్‌పై బీఎల్‌వో సంతకంతో కూడిన రసీదును ఓటర్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో లక్ష్మి, ఆర్‌పీ రాణి, భారతీయ జనతా పార్టీ నాయకుడు బి.నర్సింగ్(చిన్న), శ్యామ్, వెంకటేష్, అమృత తదితరులు పాల్గొన్నారు.

# పాత అల్యూమినియం స్క్రాప్ కొనుగోలు పేరుతో రూ.10 లక్షల మోసం

### నిందితుడిని అరెస్ట్ చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

**గండిపేట(క్రైం మిర్రర్):** పాత అల్యూమినియం స్క్రాప్ కొనుగోలు పేరుతో ఓ వ్యాపారిని మోసం చేసిన నిందితుడిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్ వహీద్ కాటేదాన్ ప్రాంతంలో ఉన్న ఒక స్క్రాప్ షాపును గుర్తించి కర్ణాటకకు చెందిన సయ్యద్ సుహాలీ(40)తో కలిసి కొనుగోలుదారులను మోసం చేయడానికి పథకం రచించాడు. ఆ పథకం ప్రకారం మే 17వ తేదీన హైదరాబాద్‌కు సయ్యద్ సుహాలీ వచ్చాడు. మరుసటి రోజు ఇద్దరు నిందితులు కలిసి స్క్రాప్ షాపు యజమాని సుల్తాన్ పటేల్, వ్యాపారి మహ్మద్ యాసర్ పటేల్‌లను సంప్రదించి పెద్ద మొత్తంలో పాత అల్యూమినియం స్క్రాప్ అందుబాటులో ఉందని నమ్మించారు. అనంతరం మే 19వ తేదీన మహ్మద్ యాసర్ పటేల్ స్క్రాప్ కొనుగోలు నిమిత్తం కాటేదాన్‌లోని స్క్రాప్ షాపుకు వచ్చాడు. స్క్రాప్‌ను వాహనాల్లో లోడ్ చేస్తున్న సమయంలో సయ్యద్ సుహాలీ బ్యాంకులో డిపాజిట్ చేయాల్సి ఉందని చెప్పి అడ్వాన్స్‌గా రూ.10 లక్షల నగదును ఇవ్వాలని బాధితుడిని కోరాడు. అతని మాటలను నమ్మిన బాధతుడు నగదు అందజేయగా డబ్బు తీసుకున్న సయ్యద్ సుహాలీ తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి బాధితుడి హోండా యాక్టివా 4జీ స్కూటర్ నెంబర్ టిఎస్12ఈఎం3597పై అక్కడి నుంచి పరారైయ్యాడు. సయ్యద్ సుహాలీ అబ్దుల్ వహీద్‌ను సంప్రదించి మోసపూరితంగా పొందిన నగదులో కొంత మొత్తాన్ని అతనికి అందజేశాడు. అనంతరం బెంగళూర్‌కు వెళ్లి కొంత మొతాతన్ని వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేసి మిగిలిన రూ.7 లక్షలను తన ఇంట్లో దాచిపెట్టినట్లు విచారణలో వెల్లడైందన్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా, నిరంతర ప్రయత్నాల ఫలితంగా నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.7 లక్షల నగదు, నాలుగు ఎయిర్‌టెల్ సిమ్స్, రెండు జియో సిమ్స్, రెండు మొబైల్ ఫోన్స్, ఐ--20కారును స్వాధీనం చేసుకున్నారు. శనివారం నిందితుడిని రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## యోగ కు సమయం కేటాయించాలి... పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** ఉరుకుల పరుగుల యాంత్రిక జీవితంలో యోగా కు కొంత సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం కమిటీ హాల్లో శనివారం నుంచి యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఉదయం 5.30 నిమిషాల నుంచి 7.00 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ ఉంటుందని చంద్రారెడ్డి తెలిపారు. యోగ గురువు సుదేర్శన్, నరసింహులు, తాటి కిరణ్, తిరుపతి రెడ్డి, వనం అంజనేయులు, పి శంకర్ రెడ్డి, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్ గుట్టురట్టు





## 110 కిలోల గంజాయి, 2 కార్లు స్వాధీనం

**గండిపేట(క్రైం మిర్రర్):** హైదరాబాద్ శివార్లలో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న భారీ ముఠాను శంషాబాద్ టాస్క్ ఫోర్స్, ఆదిబట్ల పోలీసులు ఉమ్మడి ఆపరేషన్‌లో చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ శనివారం మీడియాకు వెల్లడించారు. పోలీసులు జరిపిన ఈ దాడిలో మొత్తం 110 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 56 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గంజాయితో పాటు స్మగ్లింగ్‌కు ఉపయోగించిన 2 కార్లు (టాటా హారియర్, మారుతి ఎర్టిగా), 4 సెల్ ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు. నలుగురిని అరెస్ట్ చేయడంతో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రశాంత్ గణేష్ పసాల్కర్(31), రాజేష్ హనుమంత లంథోల్(31), సహాజీ గోకర్, చంగన్(25), ఒడిశా రాష్ట్రానికి చెందిన శ్రీహరి లిమా(26), పరారీలో పవన్‌సింగ్, ప్రభిత్ర ప్రధాన్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. పోలీసులకు దొరకకుండా ఉండేందుకు వీరు అత్యంత పక్కాగా ప్లాన్ చేశారు. టాటా హారియర్, మారుతి ఎర్టిగా కార్లలో ఒక వాహనాన్ని 'పైలట్' (ఎస్కార్ట్) వాహనంగా ముందు పంపేవారు. ఈ వాహనంలో ఉన్నవారు ముందున్న పోలీస్ చెక్‌పోస్టుల సమాచారాన్ని వెనుక గంజాయితో వచ్చే వాహనానికి అందిస్తూ అలర్ట్ చేసేవారు. సాధారణ ఫోన్ కాల్స్ చేస్తే పోలీసులు కనిపెడతారనే భయంతో, నిందితులు కేవలం ఇంటర్నెట్ కాలింగ్ యాప్స్ ద్వారా మాత్రమే ఒకరితో ఒకరు మాట్లాడుకునేవారు. టోల్ గేట్ల వద్ద సిసిటివి కెమెరాలకు దొరకకుండా ఉండేందుకు కార్లకు నకిలీ మహారాష్ట్ర నెంబర్ ప్లేట్లను ఉపయోగించారు. ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసినప్పటికీ, పక్కా సమాచారంతో నిఘా పెట్టిన శంషాబాద్ టాస్క్ ఫోర్స్ , ఆదిబట్ల పోలీసులు బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ గేట్ సమీపంలో ఈ రెండు వాహనాలను అడ్డుకొని తనిఖీ చేయడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది. నిందితులు ఒడిశాలో కిలో గంజాయిని కేవలం 4,000లకే కొనుగోలు చేసి, మహారాష్ట్రలో డిమాండ్‌ను బట్టి 20,000 నుండి 30,000 వరకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌కు ప్రధాన సరఫరాదారు ఒడిశా బెర్హాంపూర్‌కు చెందిన ప్రభిత్ర ప్రధాన్ గా గుర్తించారు. కాగా, ఈ రాకెట్ వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి ప్రణవ్ సింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని డీసీపీ తెలిపారు. ఈ ఘటనపై ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.




## అక్రమ ఫుట్‌పాత్ నిర్మాణాల కూల్చివేత

**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని గండిపేటలో రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లు, డబ్బులపై మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేత చర్యలు చేపట్టారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసిద, టిపిఓ రమేష్, ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తుతో కూల్చివేతల నిర్వహించామని తెలిపారు. అనుమతులు లేకుండా షట్టర్ల ముందు ఏర్పాటుచేసిన డబ్బాలు షెడ్లు తొలగించారు. గండిపేట్ గోల్కొండ రిసార్ట్ నుండి సాయిబాబా దేవాలయం వరకు ఇంద్ర రెడ్డి విగ్రహం నుండి యూనియన్ బ్యాంక్ వరకు ప్రత్యేకంగా కూల్చివేతలు నిర్వహించారు. ఫుట్పాత్ ను ఆక్రమించుకొని వెలసిన షెడ్లు డబ్బాలను కలిపి మొత్తం 17 కూల్చివేసిన అధికారులు తొలగించారు. మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరిట్ ఆధారంగానే అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ నియామకాల్లో రాజకీయ జోక్యం తగదు

### బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యానికి తావులేకుండా పూర్తిగా మెరిట్ ఆధారంగానే నియామకాలు చేపట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ కోరారు. శనివారం హుజూర్‌నగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కేవలం ఎనిమిది వేల రూపాయల వేతనం కోసం కూడా ఎంతో మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వారి అర్హతలు, ప్రతిభ ఆధారంగానే ఎంపికలు జరగాలని అన్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా అర్హులైన వారికి అవకాశం కల్పించాలని, పేద కుటుంబాల నుంచి వచ్చిన నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగాల భర్తీలో రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు లొంగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణా నాయక్, నగేష్ రాథోడ్, పల్లెపంగ నాగరాజు, రామ్ సైదులు, ముల్కలపల్లి రాంబాబు, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, తకెళ్ల నాగార్జున, పిల్లుట్ల సునీల్ సాయి, బారెడ్డి అఖిల్ రెడ్డి, వీర్ల అంజి తదితరులు పాల్గొన్నారు.



## గోడౌన్‌కు అనుమతి లేకుండా రావడంతో దాడి

### మృతి చెందిన వ్యక్తి.. నలుగురి అరెస్ట్



**గండిపేట(క్రైం మిర్రర్):** గోడౌన్‌కు అనుమతి లేకుండా రావడంతో పాటు దురుసుగా ప్రవర్తించడంతో కార్మికులు చేసిన దాడిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పల్లెచెరువు ప్రాంతంలో ఉన్న స్వస్తిక్ శివ డెకరేటర్స్ గోడౌన్‌లో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రి సమయంలో గోడౌన్‌లోకి ఒక గుర్తు తెలియని వ్యక్తి మద్యం మత్తులో అనుమానాస్పదంగా ప్రవేశించి తిరుగుతున్నట్లు అక్కడ పని చేస్తున్న కార్మికులు గమనించి వెంటనే అతనిని అడ్డుకొని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తించగా అక్కడ పని చేస్తున్న కార్మికులు అతడిని కొట్టి గోడౌన్‌లో బందించారన్నారు. ఉదయం వచ్చి చూడగా ఆ వ్యక్తి గోడౌన్‌లోనే చనిపోయి ఉన్నాడనాన్రు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని పంచనామా నిర్వహించి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిని దాడి చేసి హత్య చేసిన కార్మికులు బిదర్‌కు చెందిన బాలాజీ(39), వెస్ట్‌బెంగాల్‌కు చెందిన నయాన్ మండల్(23), ఉత్తమ్ బేరా(35), వ్యాపారి బహదూర్‌పురాకు చెందిన ప్రేమ్ పరివార్(26)లను అదుపులోకి తీసుకోని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్‌కు ఘన స్వాగతం పలుకుదాం



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రానికి విచ్చేయనున్న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్‌కు ఘన స్వాగతం పలుకుదామని బీజేపీ నాయకుడు వై.శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే బిఎల్ఏల బూత్ అధ్యక్షులు, పైస్థాయి నాయకులతో జరిగే సమావేశంలో ఆయన పాల్గొంటారన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని డివిజన్‌ల నుంచి ఎస్ఐఆర్‌పై సమీక్షించనున్నారన్నారు. రాష్ట్రంలో జాతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించనున్న ఎస్ఐఆర్‌పై ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారన్నారు. అలాగే ఉదయం 11.30 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలుకుతూ తర్వాత రంగారెడ్డి జిల్లా రూరల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 15 వేల మంది కార్యకర్తలతో మాట్లాడేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం కాయమని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓటు ను కాపాడుకోని బీజేపీ కి బుద్ధి చెప్పుదాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (క్రైమ్ మిర్రర్):** ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్) పేరుతో ప్రజల ఓట్లను తొలగించి వారికి అనుకూలమైన వాళ్ళను కాపాడడానికి తీసుకువచ్చిందే ఎస్ ఐ ఆర్ అని కావున ప్రజలందరూ తమ ఓట్లను కోల్పోకుండా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొని కాపాడుకొని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూని ఉన్నటువంటి బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడ కొట్టడానికి సిద్ధం కావాలని ఎస్ ఐ ఆర్ లో అందరూ పాల్గొనాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం షాపూర్ నగర్ లో గోడ పత్రికను ఆవిష్కరించారు. అక్రమ చొరబాటు దారు లు ఇతర దేశస్తులు మరణించిన వారి ఓట్లను తొలగిస్తున్నామని ప్రచారంతో తీసుకువచ్చిన సర్ అసలు ఉద్దేశం బిజెపికి వ్యతిరేకులు అయినటువంటి ముస్లిం, క్రైస్తవ, దళిత, బహుజనుల ఓట్లు తొలగించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగంలో ఓటు పౌరుని హక్కు అని చెప్తే, ఓటరుగా చేర్చుకోవాల్సింది పోయి గతంలో ఓటర్ అయిన వారినీ కూడా అనుమానాస్పదం గా ఉంచడం, పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ పక్కన పెట్టడం లాంటివి అనేకం జరుగుతున్నాయని దీనివల్ల నష్టపోయేది ఎక్కువగా పనిచేసి బతికే కార్మికులేనని అన్నారు. సర్ పేరుతో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చి ఫారం లు ఎప్పుడు ఇస్తారో తెలియక వారు పనులు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని,దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారమే కానీ ఎలాంటి ఉపయోగం లేదని, ఒకవేళ వారు ఫారంలో నింప లేక పోతే వారి ఓటు హక్కును తొలగించడం రానున్న రోజుల్లో ఓటు లేదనే కారణంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి ఏర్పడుతుందని ఇదే బిజెపి యొక్క అసలు ఎజెండా అని అన్నారు. ధనవంతులు ఫారంలు సరిగ్గా నింపి ఓటు పొందితే కార్మికులు సరిగ్గా నింపలేరు కాబట్టి కార్మికులకు ఓట్లు తొలగించి ధనవంతులకు ఓట్లుంచి మళ్లీ పూర్వం రోజుల్లో ఉన్నవాడికే ఓటు,లేని వాడికి లేనట్టు తీసుకురావడమే బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని, ఇది తెలుసుకొని ప్రజలంతా ఓటును కాపాడుకోని రానున్న ఎన్నికల్లో అదే ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటిసి కార్యదర్శి బి శ్రీనివాస్ అధ్యక్షుడు హరినాథ్ రావు ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం నాయకులు వంశీ, కీర్తి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన జిఎం విజిలెన్స్ కార్పొరేట్



**మందమర్రి టౌన్ జూన్ 27 క్రైమ్ మిర్రర్:** పదవి విరమణ చెయ్యనున్న జిఎం విజిలెన్స్ కార్పోరేట్ పి రాజీవ్ కుమార్ మందమర్రి ఏరియాను శనివారం సందర్శించగా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ వారిని జిఎం కార్యాలయంలో స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సుదీర్ఘమైన సర్వీసులో సింగరేణికి ఎన్నో సేవలు అందించారని పదవి విరమణ తర్వాత కూడా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వారి యొక్క శేష జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా,డి జిఎం ఐఈడి కె.కిరణ్ కుమార్, డివై జిఎం ఏఎస్ ఓ వి. మురళి, డిజిఎం సర్వే భుఖ్య దేశాయ్, డి జిఎం సివిల్ షేక్ మదీనా భాష , ఫారెస్ట్ అధికారి నవీన్ , క్వాలిటీ అధికారి ప్రదీప్, డి జిఎం పర్సనల్ విజయ్ సందీప్, ఎస్.రాజ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ అకౌంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై అవగాహన

### 18వ వార్డులో ఇంటింటికీ పర్యటించిన మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు



**క్యాతనపల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ 18వ వార్డులోని 58,74 బూత్ ల పరిధిలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు శనివారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన ఆయన, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వివాహానంతరం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ ఓటును ప్రస్తుత నివాస ప్రాంతానికి మార్చుకోవాలని కోరుతూ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. వాటిని సక్రమంగా నింపి సమర్పించాలని ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక సవరణ కార్యక్రమం లక్ష్యమన్నారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్ల సవరణలో ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. దరఖాస్తులు నింపే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎ-2 ఏజెంట్లు రాగి శెట్టి రాజన్న సల్మాన్ జిబ్బు నాగరాజు రాజన్న ఇబ్రహీం రవీందర్ పసర కొండ కృష్ణ కాంత్ బిఎల్ఎలు గంగ,మంగ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ లో త్రాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ పర్యటన

## సమస్యను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించిన నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, సాయి ప్రశాంత్ నగర్, కృష్ణవేణి నగర్ కాలనీలలో గత కొంతకాలంగా వేధిస్తున్న త్రాగునీటి కొరత, సరఫరా సమస్యల పరిష్కారం కోసం శనివారం క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జలమండలిసి అధికారులతో కలిసి ఆయన ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, రాజేష్‌లతో కలిసి నార్నె శ్రీనివాసరావు కాలనీల అంతటా పర్యటించి, స్థానిక ప్రజల నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు తక్కువ ప్రెషర్‌తో రావడం, కొన్ని ప్రాంతాల్లో అసలు సరఫరా కాకపోవడం వంటి సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీల్లోని ప్రతి ఇంటికీ సరిపడా త్రాగునీరు అందాలనే లక్ష్యంతో అధికారులను క్షేత్రస్థాయికి పిలిపించడం జరిగిందన్నారు. ఎక్కడైతే పైప్‌లైన్ సమస్యలు లేదా వాల్వ్ సమస్యలు ఉన్నాయో వాటిని తక్షణమే గుర్తించి యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టాలని అధికారులను కోరారు. వేసవి/ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్ స్పందిస్తూ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించామని, సాంకేతిక లోపాలను సరిచేసి శ్రీరామ్ నగర్, సాయి ప్రశాంత్ నగర్, కృష్ణవేణి నగర్ కాలనీలలో త్రాగునీటి సరఫరాను త్వరలోనే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. నీటి కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, స్థానిక మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు తమ సమస్యలను వివరించారు.



# వసంత నగర్ డివిజన్ లో నూతన ఫోనిక్స్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభం


### యువత మాదక ద్రవ్యాలను వదిలి వ్యాయామంపై దృష్టి పెట్టాలి

### రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ లో నూతన ఫోనిక్స్ ఫిట్నెస్ జిమ్ ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ కుమార్ యాదవ్ (ఎంపీ రాజ్యసభ) హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలను వదిలి శరీర పోష్టికానికి వ్యాయామం చేయాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, జిమ్ నిర్వాహకులు పృధ్వి, సుబ్రహ్మణ్యం, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కుకట్ పల్లి క్రిస్టియన్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ మేకల మైఖేల్, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్, మహిళా సీనియర్ నాయకులు వనజ, స్వాతి రెడ్డి, కోమలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధే లక్ష్యం.. ధండమూడి ఎన్‌క్లేవ్ నూతన కమిటీకి అభినందనలు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 287వ వార్డు, పేట్‌బషీరాబాద్ పరిధిలోని ధండమూడి ఎన్‌క్లేవ్ కాలనీ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శనివారం బి.ఆర్.ఎస్.ఎల్.పి.విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ ని ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందనలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దండమూడి ఎనక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు కిరణ్ కుమార్, కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు సాయి రాజశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి జార్జ్ థామస్, కోశాధికారి నాగరాజు పుప్పాల, కార్యవర్గ సభ్యులు వెంకట రమణ, శ్రీ కృష్ణ ప్రసాద్, వాసుదేవ్, శ్రీ విక్రమ్ రావు, ఉదయ భాస్కర్ రావు, తిరుమల్ గౌడ్, అభిలాష్, శ్రీ చిన్నా రెడ్డి, సరోజా రెడ్డి, జ్యోతి, కాలనీ పెద్దలు సుధాకర్ రావు, ప్రభాకర్ రెడ్డి ఇంకా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో సెర్ప్ ప్రత్యేక సమావేశం

### మహిళల ఆర్థిక స్వావలంబనపై సమీక్ష




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ఎపిఎంలు,సిసిలు, బీడీఎస్పిలు, మెంటార్స్, డిటిఈఎస్ లు, లతో పాటు సెర్ప్ హైదరాబాద్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాల సభ్యులకు, నూతన వ్యాపార పెట్టుబడులు అందించి వారి ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ హైదరాబాద్ నుండి ఓఎస్ఎఫ్ పిఈ ప్రాధున్య, ఓఎస్ఎఫ్ ఇందిర, బాలకృష్ణ, మధుసూదన్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ హాజరయ్యారు. అనంతరం అధికారుల బృందం రాజుపేట తండాలో ఓఎస్ఎఫ్ నిధులతో ఏర్పాటైన, మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ యూనిట్‌ను సందర్శించి, అక్కడి మహిళలతో వారి వ్యాపార కార్యకలాపాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆర్థిక అవసరాలపై ముఖాముఖి చర్చించారు.

# ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి

### నియోజవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్





**కూకట్ పల్లి, జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్) ప్రక్రియ విస్తృతంగా కొనసాగుతోంది. శనివారం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సర్కిల్ ఉప కమిషనర్ ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు. బాలాజీ నగర్ లో బిఎల్వోలు బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్ కు అందజేశారు. ఒక్కో ఓటర్ పేరుతో ప్రింట్ అయిన రెండు పత్రాలలో ఓటర్ వివరాలను నమోదు చేసిన అధికారులు ఓ పత్రాన్ని ఓటర్ కు ఇవ్వగా మరో పత్రాన్ని తీసుకువచ్చి ఆ వివరాలను కంప్యూటర్లో అప్లోడ్ చేయనున్నారు. ఇక్కడ జరుగుతున్న ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును డిసి స్వయంగా పరిశీలించారు. పార్టీపరంగా సర్ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ పార్టీ నేతలకు సలహాలు సూచనలు చేశారు. నియోజవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని, అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి వారి ఓట్లను తొలగించాలని ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని అధికారులకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని నిర్లక్ష్యంగా వహించిన నాయకులపై పార్టీపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ సందర్భంగా డిసి ఆంజనేయులు మాట్లాడుతూ ఓటర్ నమోదు వివరాలు అత్యంత ఖచ్చితత్వంతో కూడి ఉంటాయని ఎవరి ఓటయినా లేకపోయినా కొత్తగా ఓటరు గా నమోదు కావాలన్నా అధికారులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్-219, బిఎల్- మౌనిక, బి ఎల్ ఏ- శ్రీకాంత్ ముదిరాజ్, బూతు-220 బి ఎల్ ఓ- లక్ష్మీ, బి ఎల్ ఏ- ఎండీ.జంగీర్, బాలాజీనగర్ డివిజన్, వివేకనగర్ కాలనీ, పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజపుత్, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సునీల్ కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రంగమోహన్, సుధా, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ప్రతి 5 సంవత్సరాల చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో చుక్కలు వేయించండి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 28 నుండి 30, 2026 వరకు జిల్లాలో ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు.జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల బైవేలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వల్ల 2011 సంవత్సరం నుండి జిల్లాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని ఈ విజయాన్ని కొనసాగించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం కోసం 950 పోలియో బూత్‌లు 30 మొబైల్ బృందాలు 30 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు 4,375 మంది సిబ్బంది 108 మంది పర్యవేక్షకులు మరియు 120 వాహనాలు వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1,31,642 మంది 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి అవసరమైన 1,44,000 డోసులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.జూన్ 28 (ఆదివారం) నాడు సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు ప్రతి తల్లిదండ్రులు తమ 0--5 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని ఆ రోజు బూత్‌కు రాలేని పిల్లలకు జూన్ 29 మరియు 30 తేదీలలో ఇంటింటికి వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయబడతాయని తెలిపారు.పిల్లలు ఇప్పటికే అన్ని టీకాలు తీసుకున్నా ఆరోగ్యంగా ఉన్నా గతంలో పల్స్ పోలియో చుక్కలు వేయించుకున్నా కూడా ఈసారి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని డిఎంహెచ్ఓ డా. డి రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి చిన్నారికి రెండు చుక్కలు -- పోలియో రహిత సమాజమే మన లక్ష్యం అని పేర్కొంటూ ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు గ్రామ పెద్దలు ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ సిబ్బంది మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీకి

# నిరసనగా కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దహనం




**గండిపేట(క్రైం మిర్రర్):** నీట్ పరీక్షల పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ళ నాగేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో పలు పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు జరుగుతూనే ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన నీట్ పరీక్ష కూడా పేపర్ లీకేజీకి గురికావడం దురదృష్టకరమన్నారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల జీవితాలతో ఆటలాడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలోని విద్యాలయాల్లో అభివృద్ధి పనుల జోరు

రూ. 5.40కోట్ల టీజీఐఐసీ సీఎస్ఆర్ నిధులు కేటాయింపు

ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్మాణానికి రూ. 4 కోట్లు

గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణానికి రూ. 75లక్షలు

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం – రూ. 15లక్షలు

తారా డిగ్రీ కాలేజీలో ప్రహరీ నిర్మాణం కోసం రూ. 50లక్షలు

నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 27:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో టీజీఐఐసీ నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.5.40కోట్లు మంజూరు అయ్యాయి. ఆ నిధులతో ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో రూ. 4కోట్లు వెచ్చించి హాస్టల్ నిర్మించనున్నారు. రూ. 75 లక్షలతో గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం రూ. 75 లక్షలు వెచ్చించనున్నారు. తార డిగ్రీ కళాశాలలో ప్రహరీ నిర్మాణం కోసం ఇందులో నుంచి రూ. 50లక్షలు కేటాయించారు. ఈ పనులకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనితా సంతోష్, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు సంగీత మహేష్, సుష్మిత, రవి నాయక్, శ్రీకాంత్ గౌడ్, ప్రీతి, ఎక్స్ అఫీషియో మెంబర్స్ బబ్బు, శివుడు, యశోద, సోహైల్, ఆరిఫ్ లతో పాటు ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అరుణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సునీత, తారా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ, ఎడ్యుకేషనల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్న అక్క మెంటర్ షిప్ కార్యక్రమం విద్యార్థుల మంచి భవిష్యత్తుకు దోహదం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. సురేష్ బాబు అధ్యక్షతన అన్నా--అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ లెర్నింగ్, కెరీర్ ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ నైపుణ్యాలు, కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని, ప్రభుత్వం చేపడుతున్న అన్నా--అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో మార్గదర్శకత్వం పొందాలని సూచించారు.

# భానూరు కాంగ్రెస్ కీలక నేతలు బీఆర్ఎస్‌లో చేరిక





హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న నేతలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 27:** పటాన్‌చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు తమ అనుచరులతో కలిసి శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ప్రవళిక నరేందర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శివయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వం, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట అని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ వైపు వస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని జీఎంఆర్ తెలిపారు. భానూరు గ్రామంలో ఈ చేరికలతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## కోట్ల రూపాయలు ఖర్చు చేసినా పేదలకు కనీస నీడ కూడా లేదు

టిడిపి నాయకుడు ఉప్కమూరి విజయకుమార్

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ ఇంద్రమ్మ క్యాంటీన్ వద్ద పేదలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నాయకుడు ఉప్కమూరి విజయకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాటేదాన్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో వేలాది మంది కార్మికులు ప్రతిరోజూ ఇంద్రమ్మ క్యాంటీన్‌లో భోజనం చేస్తున్నప్పటికీ, కూర్చొని భోజనం చేయడానికి సరైన షెడ్డు లేదా నీడ లేక ఎండలు, వర్షాల సమయంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి క్యాంటీన్లు ఏర్పాటు చేసినా, ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించకపోవడం విచారకరమని అన్నారు. అధికారులు ఈ సమస్యను చూసీ చూడనట్లు వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు. అదేవిధంగా లక్ష్మీగూడ, ఆర్‌జీకే, వాంబే కాలనీ ప్రాంతాల్లో కూడా ఇంద్రమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు చాలా కాలంగా కోరుతున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి వాంబే కాలనీ సమీపంలో మరో ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు, కాటేదాన్ ఇంద్రమ్మ క్యాంటీన్ వద్ద శాశ్వత షెడ్డు నిర్మించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

# నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

ముగ్గురు నిందితుల అరెస్టు.. 100 కిలోల విత్తనాలు స్వాధీనం



**మందమర్రి జూన్ 27 (క్రైమ్ మిర్రర్) :** రైతులను మోసం చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మందమర్రి పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు శనివారం సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 100 కిలోల లూజ్ పత్తి విత్తనాలతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసులు శనివారం ఉదయం అందుగులపేట్ శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలోని ఎన్‌హెచ్--363పై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురిని ఆపి తనిఖీ చేయగా, ఎలాంటి ధ్రువీకరణ లేబుళ్లు, బిల్లులు లేని 100 కిలోల లూజ్ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పాత మంచిర్యాల మధుర్‌నగర్‌కు చెందిన మాకినేని రాఘవేంద్ర(39), మందమర్రి బురదగూడెంకు చెందిన కట్ట నరేష్(41), పుట్టగంటి పవన్‌కుమార్(39)లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుల నుంచి అపాచీ, టీవీఎస్ బైకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రైతులను మోసం చేసే ఉద్దేశంతో నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు హెచ్చరించారు. నకిలీ విత్తనాల ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ నరేష్‌తో పాటు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేష్, చైతన్య, మహేందర్, సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.



## నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 27: మిర్యాలగూడ పట్టణంలోని పలు విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి మేకల ఋష్యేంద్రమణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుమిత్ర, చీదళ్ల అనంతరాములు అండ్ సన్స్, యొద సీడ్స్ దుకాణాల్లో నిల్వ ఉన్న వరి విత్తనాలను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. విత్తనాల నాణ్యతను నిర్ధారించేందుకు శాంపిళ్లను సేకరించి సీడ్స్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం సిఫార్సు చేసిన వరి విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని దుకాణదారులకు సూచించినట్లు చెప్పారు. నాసిరకం విత్తనాల విక్రయం లేదా నిబంధనల ఉల్లంఘన జరిగితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎస్ఐఆర్, నక్షా సర్వే పనుల పరిశీలన

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 27:** ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు నక్షా సర్వే పనులను మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తీరును స్వయంగా పరిశీలించారు. నిర్దేశిత గడువులోగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) చురుగ్గా ఫారాల పంపిణీ చేపట్టడం అభినందనీయమని కమిషనర్ అన్నారు. ఈ కీలక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కౌన్సిలర్లు, బీఎల్ఓలు, పట్టణ ప్రజలు సమన్వయంతో పనిచేసి బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.



## ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

12 వాహనాలు సీజ్

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ..హుజుర్ నగర్ ఎస్ఐ నరేష్




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్‌లో శనివారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన వారిపై పోలీసులు చర్యలు తీసుకుని 12 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు అప్పగించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు ఇకపై కూడా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ప్రైవేటు పాఠశాలల ఫీజులు నియంత్రించాలి

## పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై నిషేధం విధించాలని బీసీ యువజన సంఘం డిమాండ్



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 27:** ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించడంతో పాటు పాఠశాలల ద్వారానే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాన్ని నిషేధించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడలో మోకాళ్లపై కూర్చుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచి తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. అధిక ఫీజులపై విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చదివించాలంటే భూములు, బంగారం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావూరి రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకుడు పట్టేటి రమేష్, నియోజకవర్గ నాయకుడు మునగాల శైలేందర్, పట్టణ నాయకులు లక్ష్మణ్, రాంబాబు మైతోటి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌కు ప్రజలంతా సహకరించాలి

### రాజేంద్రనగర్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్దూరి ప్రభాకర్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** ఎస్ఐఆర్‌కు ఓటర్లంతా సహకరించాలని రాజేంద్రనగర్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్దూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం శివరాంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్యూమరేషన్ ఫామ్‌లను ఓటర్లకు అందజేశారు. వీటిని పూర్తిగా నింపి ఇంటి వద్దకు వచ్చే బిఎల్‌వోలకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి బీజేపీ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభం.. ఏర్పాట్లను పరిశీలించిన పార్టీ నేతలు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా కొనసాగు తున్నాయి. రేపు (జూన్ 28) బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ చేతుల మీదుగా నూతన జిల్లా కార్యాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో, శనివారం కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్, కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వాగత ఏర్పాట్లు, పూజలు, హోమం, సుందరీకరణ, అలంకరణతో పాటు సభా వేదిక ఏర్పాట్లను జిల్లా నాయకులతో కలిసి సమీక్షించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా నూతన బీజేపీ కార్యాలయం తమ నియోజకవర్గంలో ప్రారంభం కావడం ఆనందదాయకమని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రారంభోత్సవం అనంతరం నాంపల్లిలో నిర్వహించే ముఖాముఖి సభకు బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భాగ్యరాజ్ మృతి పట్ల పవన్ దిగ్భ్రాంతి

### ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన

అమరావతి: ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. భాగ్యరాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని చెబుతూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రచయితగా, సహాయ నటుడిగా భాగ్యరాజ్ సినీ జీవితాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం తమిళ చిత్ర పరిశ్రమలో దర్శకుడిగా, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన దర్శకత్వం వహించిన, కథ-స్క్రీన్‌ప్లే అందించిన అనేక చిత్రాలు తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రీమేక్ అయి ఘనవిజయం సాధించాయని గుర్తు చేశారు. ప్రేమ, కుటుంబ కథలను ఆయన మలిచిన తీరు ఒక తరం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని పవన్ తెలిపారు. తన సినిమాల ద్వారా భారతీయ సినీ రంగంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ సందర్భంగా కె. భాగ్యరాజ్ కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

### అమరావతితో మీకేం పని వెళ్లారు

### వైకాపా నేతల తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

అమరావతి: వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. 'మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90శాతం రైతులు రాజధానికి భూములు ఇచ్చినవారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గంగలో కలపడం పక్కా...బి ఆర్ ఎస్ పార్టీ వచ్చేది పక్కా...!

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు లో పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎస్ ఐ ఆర్, బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, శంభీపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్,రాజేందర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి తో పాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయంపై పూర్తి నమ్మకం



కలుగుతోందని అన్నారు. మహేశ్వరంలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని, సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై విమర్శలు చేస్తూ సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు పడిందని, రైతులు, మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్య, సాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం, గురుకులాలు, జిల్లాల అభివృద్ధి వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి మరియు సంక్షేమం లక్ష్యంగా పనిచేశామని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం కార్యకర్తలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ రూపంలో విస్తృతంగా నిర్వహించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకొని గుడి కట్టాలంటూ ప్లాట్లు కబ్జా?

### ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి.

### అధికారం మాది మేమేమైనా చేస్తాం అంటూ బెదిరింపులు



**కోదాడ, జూన్ 27 క్రైమ్ మిర్రర్ :** పట్టణ పరిధిలోని తమ్మర రెండవ వార్డులో 1984వ సంవత్సరంలో ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించడం జరిగింది. ఆ సమయంలో ఎస్సీలకు కమ్యూనిటీ హాలు నిమిత్తం కొంత స్థలాన్ని కేటాయించడం జరిగింది. అదే సమయంలో ఎస్టీలకు కొంత స్థలం కేటాయించడం జరిగింది. ఎస్టీలు ఆ స్థలంలో ఓ దేవాలయాన్ని నిర్మించుకొని పూజలు చేసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ ఎన్నికలకు నాలుగో వార్డు ఎస్టీ రిజర్వేషన్ రావడంతో గ్రామంలోని పెద్దలు ఎరుకుల కులం వరకు కేటాయించడం జరిగింది. వారి విజయానికి ఎస్సీలు, బీసీలు ప్రతి ఒక్కరు సహకరించారు. దానికి ప్రతిఫలం వారు గెలిచారు. గెలిచినాక ఎస్సీ కమ్యూనిటీ హాల్ కేటాయించిన స్థలాన్ని గుడి కట్టాలంటూ ఆక్రమణకు పథకాన్ని రచించి ఇక్కడ ఫంక్షన్ చేసుకోవాలంటూ డోజర్ తెచ్చి స్థలాన్ని సదును చేశారు. ఆ తర్వాత సీన్ రివర్స్ అయింది రాత్రికి రాత్రే పక్కన వేరే దేవుని పెట్టి పూజలు చేస్తున్నారు అది గమనించిన ఎస్సీలు ఇదేంటని అడగగా వారి మీదకి దౌర్జన్యంగా బెదిరింపులకు దిగారు. అధికారం మాది నేను కౌన్సిలర్ ను నేను ఏది చెప్పినా ఏది చేసినా అదే శాసనం మాకు ఎదురొస్తే మీ అంతు చూస్తామంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు




వాపోతున్నారు. అలాంటి వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పీఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే అలాంటి కౌన్సిలర్ల పై నిజ నిర్ధారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు.



## 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

### ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జూన్27:దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు. 'దివ్యాంగులను చీదరించకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.